



# నవభూమి

జిల్లా అనుబంధం

09 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్
- సన్న బియ్యంతో భోజనం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు

**టేకులపల్లి ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** ఇల్లు లేని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, అర్హులైన వారు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో ప్రతి పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి ఎమ్మెల్యే కోరం ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద కోయగూడెం గ్రామానికి 403 ఇండ్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు ఇంటిని కచ్చితంగా నిర్మించుకోవాలని, ఎక్కువ కొలతలు పెట్టి ఖర్చు ఎక్కువతో ఇళ్ళ నిర్మాణం చేపట్టవద్దని ఆయన లబ్ధిదారులకు సూచించారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాల్లో పారదర్శకంగా సర్వే నిర్వహించి ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని కోరం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రైతును రాజును చేయడమే తమ సర్కారు ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం



ఉచితంగా కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం లచ్చగూడెం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు గుమ్మడి సురేష్, శశికళ ఇంట్లో కలెక్టర్, పిఓ, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే కనకయ్య సన్న బియ్యం భోజనం చేశారు. సన్నబియ్యమే కాకుండా లబ్ధిదారులకు ఇతర నిత్యవసర వస్తువులు కూడా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అన్నిటిని వినియోగదారులు సరైన రీతిలో సద్వినియోగ పరుచుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, స్థానిక తహసీల్దార్ నాగ భవాని, ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, సీఐ



తాటిపాముల, సురేష్ ఎస్సైలు పోగుల సురేష్, శ్రీకాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య దేవా, కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, కోరం సురేందర్, బండ్ల రజిని, బండ్ల శ్రీనివాస్, ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, వీరభద్రం, శశికళ, సరిత, రజియా, శంకర్, సుధాకర్, బానోతు రవి, బద్రు, సర్దార్, లక్కినేని శ్యామ్, బుర్ర ధర్మయ్య, తులసి రామ్, మంగిలాల్, హనుమంతు, బన్సీ, రాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆగని బియ్యం అక్రమ రవాణా

- 350 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** అధికారులు, ప్రభుత్వం ఎంత కట్టడి చేసినా రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆగడంలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో అక్రమంగా తరలిస్తున్న 350 క్వింటాల రేషన్ బియ్యం లారీని పట్టుకున్న భద్రాద్రి జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్సై జె. ప్రవీణ్ మంగళవారం పట్టుకున్నారు. ఆంధ్రా సరిహద్దు లోని తెలంగాణ రాష్ట్రం నుంచి ఆంధ్రా లోకి వెళ్లి అటునుండి తెలంగాణ లోని



మరో ప్రాంతం నుండి ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రేషన్ బియ్యం సరఫరా అవుతున్నట్లు తెలుస్తోంది.

# పువ్వాడను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** సిపిఐ సీనియర్ నేత జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరావును ఖమ్మంలోని ఆయన స్వగృహంలో మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం



శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కలిసి యోగక్షేమాల గురించి తెలుసుకొన్నారు. వారితోపాటు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట సమితి సభ్యులు మౌలానా, సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు జిమ్మెల జితేందర్ రెడ్డి, గిరిజన సమైక్య నాయకులు రామూర్తి తదితరులు ఉన్నారు.

# మహిళలకు ఆహార భద్రతపై శిక్షణ నిర్వహించాలి

- ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లో ఆహార భద్రత మరియు ఆరోగ్యకరమైన ఆహారాలపై జిల్లా స్థాయి సలహా కమిటీ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడానికి అవసరమైన అవగాహన ఆహార వ్యాపారస్తులకు కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. హెూటల్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులు వాడిన నూనెను బయో డీజిల్ సంస్థలకు అమ్మకం చేపట్టే విధంగా జిల్లా ఇండస్ట్రీ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం లభ్యత కొరకు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అనారోగ్యకరమైన మరియు గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులను, ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని వాటి అమ్మకాలను పర్యవేక్షించడం, నివారించడానికి నిరంతర సోదాలు చేపట్టాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మార్కెట్లలో బేకరీ వస్తువులు, పాలు, వంటనూనె, చికెన్, మాంసం నిల్వలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చాట్ బండి, పౌల్ట్రీ మరియు ఇతర రోజువారీ వినియోగ వస్తువులు నాణ్యతను పర్యవేక్షిస్తూ, నాణ్యమైన వాటిని విక్రయించేలా వ్యాపారస్తులకు శిక్షణ తరగతులు అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు.

ఆహారం వ్యాపారాలలో వచ్చిన వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించాలన్నారు. మహిళ సమాఖ్య సభ్యులకు ఆహార భద్రతపై శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల్లో వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆహార పదార్థాల నిల్వ చేయు ప్రదేశాలు, వంటగది తనిఖీ చేసి ఏమైనా సమస్యలుంటే నివేదికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఆహారం నిల్వలు చేయుచోట ఎలుకలు పురుగులు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ఆదేశించారు. 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాల పై ప్రత్యేక దృష్టి సారించాలని రానున్న పది రోజుల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలు వసతి గృహాల్లో పర్యటించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన అన్నారు.

విద్యాశాఖ అధికారులు పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార





భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల మరియు వసతి గృహ ఆవరణలో మునగ మరియు ఔషధ మొక్కలను అధికంగా నాటాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో లభ్యం అయ్యే ఇప్పపువ్వు కాజు, బాదం కంటే ఎక్కువ పోషక విలువలు ఉన్నాయని వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆహార పదార్థాలు నిల్వ చేయడానికి గాను అవసరమైన సోలార్ డ్రైవర్లు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని, దాని ద్వారా ఆహారం వృధా కాకుండా ఉండాలని దానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అవసరానికి సరిపడ వరి సాగు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

పౌరసరఫరాల అధికారులు జిల్లాలోని దుకాణాలలో పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మరియు గర్భిణీలకు మంచి పోషక ఆహారం అందించాలని అన్నారు. వేసవిలో ఐస్ వినియోగం అధికంగా ఉంటుందని, ఆ యొక్క ఐస్ ఎక్కడి నుంచి వస్తుంది, ఐస్ తయారీకి ఉపయోగించే నీరు వారు పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలన్నారు. ఏప్రిల్ మరియు మే నెలలో ఆహార వ్యాపారులను కేటగిరి వారీగా ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఆహార పదార్థాల వినియోగం, ఆహార పదార్థాల తయారీలో పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంచిగా నాణ్యత ప్రమాణాలు పాటించే వ్యాపారస్తులకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించిన వారికి జరిమానా మరియు వ్యాపారాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జీఓ నంబర్ 21ను రద్దు చేయాలి

## కాంట్రాక్ట్ అధ్యాపకుల ఆందోళన




**ఖమ్మం, నవభూమి, ఏప్రిల్ 8 :** విశ్వవిద్యాలయాల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులను క్రమబద్ధీకరించకుండా నేరుగా అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 21ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ, వ్యాయామ కళాశాలల కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ అధ్యాపకులు మంగళవారం తరగతులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కు సమాన మైన అర్హతలు కలిగి ఇంటర్వ్యూ బోర్డు, రోస్టర్ విధానంలో ఎంపికైన కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా నేరుగా అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రభుత్వం జీవో జారీ చేయటం తగదన్నారు. 30 ఏళ్ళుగా వివిధ విశ్వవిద్యాలయాల్లో విద్యాబోధన చేస్తున్న అధ్యాపకుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని వాపోయారు. జీవో ని ఉపసంహరించుకునే వరకు దశల వారి ఆందోళన చేపడుతామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ పిలుపుమేరకు తలపెట్టిన ఈ ఆందోళనలో అధ్యాపకులు డాక్టర్ గోపి, డాక్టర్ శ్యామ్ బాబు, డాక్టర్ పేరెల్లి కోటి, డాక్టర్ శేఖర్, డాక్టర్ వీరాంజనేయులు, జి.రమ, వి లక్ష్మీహరిత, ఆమెడ వీరన్న, రాజీవ్ రాజ్, డాక్టర్ చలపతిరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు




**గుండాల ఏప్రిల్ 8 నవభూమి:** మండలంలో రాత్రి గాలి దుమారంతో కురిసిన భారీ వర్షానికి మండలంలో పంటలు, ఇళ్ళు, కరెంటు స్తంభాలు కూలిపోయాయని, ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులతో సర్వేలు చేపించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని మండల తహసిల్దార్ ఇమ్మానియేల్ కి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు మాట్లాడుతూ మండలంలో వందలాది ఎకరాల్లో పంట నేలమట్టం అయిందని, అనేక చోట్ల ఇల్లు కూలిపోయాయని, విద్యుత్ ట్రాన్స్ఫారాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని అన్నారు. మొక్కజొన్న నష్టపోయిన రైతుకు ఎకరాకు 50 వేలు, మిర్చి ఎకరాకు లక్ష రూపాయలు, వరి పంటకు 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో కొడవటంచగ్రామంలో వర్షం కు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పర్శక రవి, మానాల ఉపేందర్, బానోతు లాలు, వాగబోయిన సుందర్రావు, వాగబోయిన బుచ్చయ్య, ఎట్టి సుధాకర్, ఇసం రమేష్, ఇసం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ బిజెపిల మతోన్మాద విధానాలను ఎండ కట్టాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన ధర్నా




**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 8 :** ఆర్ఎస్ఎస్, బిజెపిల మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు గంటా శ్రీను, అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసేందుకు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. దేశంలో కార్మిక వర్గానికి భద్రత కరువైందన్నారు. భద్రత కోసం,మంచి వేతనం కోసం, ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే నల్ల చట్టాలతో అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మరోవైపు రైతులు కనీస మద్దతు ధర కోసం చట్టపరమైన హామీ కోసం పోరాడుతుంటే అణచివేస్తున్నారు. రైతులు అప్పులు ఊబి నుంచి బయటపడేందుకు రుణాల రద్దు కోరుతుంటే కేంద్రం నుంచి కనీస స్పందన కరువైందన్నారు. ఈ పరిస్థితులలో ఆర్ఎస్ఎస్ బిజెపి, వి హెచ్ పి , బజరంగ్ దళ్ తదితర పరివారం 1773లో చనిపోయిన ఔరంగ జేబు సమాధి గొడవలు సృష్టిస్తోందన్నారు.అమాయక హిందూ ప్రజలను రెచ్చగొట్టి,ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజల సమస్యలైన రైతుల ఆత్మహత్యలు ఆర్థిక ఇబ్బందులు పక్కదారి పట్టించేందుకు ఈ చర్యలు చేపడుతున్నార న్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆహార పదార్థాల తరల పెరుగుదల వంటి అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి ఔరంగజేబ్ సమాధిని కూల్చివేయాలని నినాదాన్ని ఇచ్చిందన్నారు. బాబ్రీ మసీదు వద్ద చేపట్టినట్లే హిందువులు ఈ సమాధి వద్ద కరసేవ చేస్తారన్నారు.ఈ మత విద్వేష, మత విభజన వ్యవహారం ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక ఆయుధంగా వాడుతున్నారన్నారు. ఆర్ఎస్ఎస్,బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితం చేస్తూన్నాయన్నారు. హిందువుల ఓట్లు దండుకొని,ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఫాసిస్ట్ విధానాలతో భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగజేబు సమాధి పేరుతో మసీదు కింద మందిర్ ఉందనో అలజడలు సృష్టించేందుకు ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో బిజెపి పని చేస్తోందన్నారు. హోలీ పండుగ సందర్భంగా చాలా చోట్ల తమ మత ఎజెండా అమలు చేస్తుందని ఆయన విమర్శించారు . నాలుగు కార్మిక లేబర్ కోడ్ లు, వ్యవసాయ మార్కెటింగ్ బిల్లు, కొత్త విద్యా విధానాలకు వ్యతిరేకంగా బహుళ సమైక్యవాదం, లౌకికవాదం, ప్రజాస్వామ్య రక్షణ కోసం, నవ్య ఉదారవాద ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, ఆదివాసీలు, దళితులు, మత, భాష, మైనారిటీలు అందరికీ హిందూత్వ ఫాసిస్ట్ శక్తులచే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ వర్గాలన్నీ అణిచివేతకు, దోపిడీ గురవుతున్నాయ న్నారు.ఈ వర్గాల ప్రజానీకం,మిలిటెంట్ గా బహిరంగంగా శక్తివంతంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొరస వెంకటేష్ , దుంప రాఘవులు, సున్నం కృష్ణ, సున్నం రాజారావు,కందిమల్ల నాగప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట నరసమ్మ, జే పరిమళ నాయకులు దేవి నెక్కొండలి అలివేలు, భద్రమ్మ, ఆదం సాహెబ్, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో ఇల్లెందు అంతలాకుతలం

- నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్

**ఇల్లెందు రూరల్ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** సోమవారం రాత్రి అకాల వర్షం మూలాన ఇల్లందు మండలంలోని అతలాకుతలం అయ్యారు. మండలంలోని మర్రిగూడెం, పోలవరం, కొమరారం, పోచారం, బోయతండా, మాణిక్యారం, ముత్తారపుకట్ట, మసివాగు, ఇతర ప్రాంతాలలో అకాల వర్షం పెనుగాలులతో వరి, మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయి.

ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకొని నోటి కందిన ముద్ద నేలమట్టం కావడంతో ఇల్లందు మండల పరిధిలో గల రైతులు బోరున విలపిస్తున్నారు. అకాల వర్షంతో నష్టపోయిన పంటలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన పంట చేలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు నాయని రాజు, అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి శ్రీ రామ్ కోటయ్య, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల కార్యదర్శి జూకంటి గాంధీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు మాట్లాడుతూ ఈ అకాల వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కల్లం మీద తడిసిన గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మొక్కజొన్న పంట ఎకరాకు 25 వేల రూపాయలు, వరి పంటకు ఎకరాకు 35 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు అజ్మీర బిచ్చ, వాంకుడోత్ శంకర్, కోరం ముత్తక్క, ఇస్లావత్ కోటేష్, బుర్ర లక్ష్మయ్య, ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా, ప్రాంతీయ కమిటీ నాయకులు కుంజ సమ్మన్న, భూక్య పాషా, తనకం సత్యం, కాంపాటి యలంధర్, కాంపాటి జగ్గులు, అజ్మీర ఈరు, ధరావత్ పాప, కుంజ కృష్ణ, ధరావత్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు









# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** మంగళవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేస్తున్నామని, ఇందులో భాగంగా మంగళవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించనన్నారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెంట్ దార ప్రసాద్, మరియు ఎలక్షన్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# పీజీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 8:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీజీ కళాశాలకు సొంత భవనం నిర్మించడంతో పాటు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు శాంతి కుమార్, కేళోతు సాయి కుమార్, శ్రీ కాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గార్ల లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కళాశాలలో కనీసం బోధన చేసే అధ్యాపకులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో పూర్తి గిరిజన జిల్లా అయినప్పటికీ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చెయ్యలేక పోతున్నారని, పాలకులు గిరిజన పిల్లలకు విద్యను దూరం చేసే కుటలయత్నం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. సొంత భవనం నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేయడం తో పాటు రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నునావత్ సాయి, నరేష్, వినయ్, రాజేష్, తరుణ్, హరి చందర్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు

# మోటార్ సైకిల్ చోరీ

**టేకులపల్లి ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉంచిన మోటార్ సైకిల్ ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకొని వెళ్ళినట్లు స్థానిక ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు, పాల్వంచ పట్టణానికి చెందిన గంగపురి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి ఈ నెల 4వ తేదీన టేకులపల్లి మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద తన స్ప్లెండర్ మోటార్ సైకిల్ పార్కింగ్ చేసి, డోర్నకల్ లోని తన బంధువుల ఇంటికి వెళ్ళాడు. మరుసటి రోజు వచ్చి చూసుకోగా మోటార్ సైకిల్ కనిపించలేదు. మోటార్ సైకిల్ ఆచూకీ కోసం అన్ని చోట్ల వెతికాడు. కానీ దొరకలేదు.దాంతో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో దుర్గాప్రసాద్ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో నిందితుడి వీడియో రికార్డు అయిందని ఎస్సై పేర్కొన్నారు

# సమన్వయంతో పోషణ పక్షం నిర్వహించాలి

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్






**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో పోషణ పక్షం ( పోషణ పక్వాడ ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి లో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణలో భాగంగా పోషణ పక్షాన్ని ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రధానంగా బలహీనంగా, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు మరియు కౌమారదశలో ఉన్న బాలికలను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల సమన్వయం అవసరమని చెప్పారు. పోషణ లోపం నివారణలో భాగంగా ఏ గ్రామంలోనూ పోషక లోపం ఉండకుండా చేయాలనే ప్రధాన భావంతో విజయవంతం చేసి పరిపూర్ణ ఆరోగ్యవంతం తయారు చేయాలని చెప్పారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో పోషక లోపం ఉన్న గర్భిణీల వివరాలను ఐసిడిఎస్ కు అందించాలని ఐసీ డి ఎస్ వారికి సరైన పోషక ఆహారం అందించాలని ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోషకాహార మేళాలో వివిధ రకాల పోషకాహార ఉత్పత్తులను విక్రయించాలని, ఈ ఉత్పత్తులు గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి తెలిపారు. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, నగరంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్, బస్తీ దవాఖానాలలో హిమోగ్లోబిన్ పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహించాలన్నారు. 12 సంవత్సరాల బాలికల నుంచి 55 సంవత్సరాల మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి, వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలన్నారు. పోషణ పక్షం వాల్ పోస్టర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళ సంక్షేమ అధికారి లేనినా, వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# గ్యాస్ ధర పెంపు నిరసిస్తూ సిపిఐ రాస్తారోకో

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 8:** కేంద్ర ప్రభుత్వం ఒకే సారి గ్యాస్ సిలిండర్ల ధర ను 50 రూపాయలు పెంపు దల చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గార్ల లో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక నెహ్రూ సెంటర్ లో బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు అర్థగంట సేపు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 91 లక్షల కుటుంబాలు కాకుండా మరో పదకొండు లక్షల మంది ఉజ్వల లబ్దిదారులపై ఆర్థిక భారం పడుతుందన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను పెంచుకుంటూ ప్రజలపై భారం మోపుతూ ఆందోళనకు గురి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధర తగ్గింపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల



కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, మాగం లోకేష్, ధూపాటి జనార్ధన్, వీరన్న, వెంకటేష్, ప్రవీణ్, రమేష్, బాల, తదితరులు పాల్గొన్నారు

# యాకూబ్ మియా సేవలు మరువలేనివి

**గార్ల, నవభూమి, ఏప్రిల్ 8:** విలేకరిగా, సామాజిక కార్యకర్తగా సమాజ సేవ చేస్తూ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకొన్న యాకుబ్ మియా సేవలు మరువలేనివని మండల అఖిల పక్షం నాయకులు, చిన్న నాటి మిత్రులు అన్నారు. గార్ల లో మంగళవారం జరిగిన యాకుబ్ మియా సంస్మరణ సభలో వారు మాట్లాడుతూ యాకుబ్ మియా ఆశయ సాధనకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, విద్యా వంతుల వేదిక రాష్ట్ర నాయకుడు జంపాల విశ్వ, టియుడబ్ల్యూ జె( ఐజెయు) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్, సంఘం నాయకులు సంపసాల వెంకన్న, రూపన్ శంకర్, జాన్ ఖాన్, సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసి మండల కార్యదర్శులు అలవాల సత్యవతి, జంపాల వెంకన్న, జి.



సక్రు, యాకుబ్ మియా చిన్న నాటి మిత్రులు సైదులు, పల్లె బోయిన లింగయ్య, గిన్నారపు మురళి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలపాల గ్రామానికి చెందిన బాల్య స్నేహితులు 25 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు

# పారా ఒలింపిక్ స్వర్ణ పతక విజేత దీప్తి జీవాంజికి ఘన సన్మానం

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 8, నవభూమి ప్రతినిధి:** కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 7 గంటలకు అంతర్జాతీయ పారా ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం విజేత, అర్జున అవార్డు గ్రహీత, తెలంగాణ ముద్దుబిడ్డ దీప్తి జీవాంజిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్ మాట్లాడుతూ, దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన దీప్తి జీవాంజి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ, అథ్లెటిక్స్‌లో పాఠశాల స్థాయిలోనే ప్రతిభ కనబరిచి, కోచ్ నాగపురి రమేష్ శిక్షణలో రాటుదేలుతూ జపాన్‌లో జరిగిన పారా ఒలింపిక్స్‌లో భారత్‌కు స్వర్ణ పతకం సాధించిందని తెలిపారు. క్రీడా రంగంలో చూపిన అసాధారణ ప్రతిభకు భారత ప్రభుత్వం అర్జున అవార్డు ప్రదానం చేసిందని గుర్తుచేశారు.

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

### ప్రగతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన సాబీర్




**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపుకోసం కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులను కోరారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రీమియర్ క్రికెట్ లీగ్లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు క్రీడా, సంస్కృతికరంగాలవైపు దృష్టి సారించాలన్నారు. యువత ఆధునికపోకడలకు ఆకర్షితులవకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ స్థైపోటీల్లో రాణించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని, క్రీడామైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారని, వారి కృషికి క్రీడాకారులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కార్యకర్త పై సిపిఎం నాయకుల దాడి

### తలకు బలమైన గాయం

### పాల్వంచ ఆసుపత్రికి తరలింపు





**పాల్వంచ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** మండలం పరిధి లోని బంద్రుగొండ గ్రామంలో మంగళవారం ఒక విషయం పై జరిగిన లో ఘర్షణ లో సిపిఐ పార్టీ కి చెందిన ఇట్టి వెంకట్రావు పై సిపిఎం మండల కార్యదర్శి పాకాల వెంకట్రావు దాడి చేసి, కొట్టటం తలకు బలమైన గాయ మైందని సిపిఐ పార్టీ నాయకులు తెలిపారు. సుమారు 40 మందితో రౌడీయిజం చేస్తున్నాడని, కత్తులు, కర్రలు పట్టుకొని ఊరిలో హల్ చల్ చేస్తున్నాడని, నాయకులు ఆరోపించారు. గాయపడిన వెంకట్రావు ను గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించి, వైద్యం అందిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది

# సూపర్ 60 ఉచిత శిక్షణకు ఎంపికైన వీపనగండ్ల విద్యార్థి మనోజ్

**వీపనగండ్ల, ఏప్రిల్ 9 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పి మనోజ్ అభయ పౌండేషన్ సంస్థ ద్వారా పాలిటెక్నిక్, టి ఆర్ జె సి విద్య కోసం ఉచితంగా ఇస్తున్న శిక్షణ పోటీ పరీక్షలో పి మనోజ్ ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ ద్వారా నిర్వహించిన ఈ పోటీ పరీక్షలో 300 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 60 మంది విద్యార్థులను ఎంపిక చేయడం అందులో మా పాఠశాల విద్యార్థి ఉచిత శిక్షణకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు

# ఐఎన్టిఎస్ఓ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య

**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 8:** ఐ. ఎన్. టి. ఎస్. ఓ. (ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్) జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులకు స్థానిక ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్ నందు గల శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వీరిలో ఆరో తరగతి చదువుతున్న బి. వర్షిత్, ఏడో తరగతి చదువుతున్న అక్షర శ్రీ, ఎనిమిదో తరగతి చెందిన లోహిత్, మరియు 9వ తరగతి చెందిన సోహన్ గణేష్, గ్రాండ్ ప్రైసులుగా ల్యాప్టాప్ లను దక్కించుకున్నారు. వీరితో పాటు తొమ్మిదవ తరగతికి చెందిన ఆశ్రిత్, ఎనిమిదో తరగతి చెందిన గోకుల్ శ్రీనాథ్, 9వ తరగతి చెందిన కౌశిక్ రెడ్డి, నాలుగో తరగతి చెందిన అక్షిత్,మరియు ఆరో తరగతి చెందిన శ్రీ హర్షిత మొదటి బహుమతిగా టాబ్ లను మరియు గోల్డ్ మెడల్స్, ఏడో తరగతి చదువుతున్న సాయి సహస్ర ,ఆరో తరగతి చెందిన ఈశాన్, మూడో తరగతి చెందిన గౌతం, ఏడో తరగతి చెందిన ఓం సాయి వర్షిత్, ద్వితీయ బహుమతి స్మార్ట్ వాచ్ మరియు గోల్డ్ మెడల్స్ సొంతం చేసుకున్నారు కన్సోలేషన్ బహుమతి విభాగంలో 140 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. దాదాపు 578 మంది విద్యార్థులు గోల్డ్ మెడలు మరియు మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ గారు అభినందిస్తూ తమ పాఠశాలలో పోటీ ప్రశ్నలలో గెలుపొందే విధంగా




కార్యాచరణ రూపొందించడం దానిని అనుసరిస్తూ పాఠ్యాంశాలు బోధించడం వల్లనే ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించగలిగామన్నారు. డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య గారు మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో అనుసరిస్తున్న పాఠ్యప్రణాళిక ద్వారానే ఇటువంటి ఫలితాలు రావడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం. చేతన్ మాథూర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ టీ.ఎల్.యన్.శర్మ, నాగప్రవీణ, నీరజ, వైస్ ప్రిన్సిపల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, ఐ.పి.ఎల్. ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి, డీన్ కె.వి.ఆర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎర్ర శ్రీకాంత్‌కు నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం సిపిఐఎం నాయకులు

**భద్రాచలం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలో ప్రతినిధిగా పాల్గొంటూ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ ఎం బృందం సందర్శించి నివాళులర్పించారు. మంగళవారం ఖమ్మం ఆ పార్టీ కార్యాలయంలో ఉన్న సిపిఐ పార్థివదేహంపై సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కార్మిక రంగాలలో సుదీర్ఘ కాలం పని చేసిన ఎర్ర శ్రీకాంత్ పార్టీ పట్టణ స్థాయి నుండి రాష్ట్ర కమిటీ స్థాయి వరకు ఎదిగారని అన్నారు. ఉపక కార్మిక నేతగా కార్మిక సమస్యలపై పనిచేస్తూనే పట్టణ మధ్యతరగతి ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు ఎర్ర శ్రీకాంత్ నిర్వహించారని గుర్తు చేశారు. ఉమ్మడి కమ్మ జిల్లాలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఎర్ర శ్రీకాంత్, మధురైలో జరుగుతున్న అఖిలభారత మహాసభలలో ప్రతినిధిగా పాల్గొంటూ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందటం దురదృష్టకరమని అన్నారు. అఖిల భారత మహాసభ సైతం ఎర్ర శ్రీకాంత్ మృతికి సంతాపం తెలియజేసిందని మహాసభలో తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తూ మతోన్మాద బిజెపి



పై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే ఎర్ర శ్రీకాంత్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారు స్పష్టం చేశారు. నివాళులు అర్పించిన వారిలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు బోల్లి వెంకటరాజు, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

### ■ సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 8 :** ప్రజలపై భారాలు మోపుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో తరిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మోడీ పేద, మధ్యతరగతి ప్రజలను విస్మరించి పాలన చేస్తున్నారని ప్రజల జీవన స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వచ్చిన కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధరల పెంపుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగి పేదవాడు బతకలేని పరిస్థితికి వచ్చిన స్థితిలో ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచడం మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డ సామెతను గుర్తుకు తెస్తుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ వైఖరి కారణంగా గడిచిన నాలుగేళ్లలో ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లిందని 142 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో సంపద మొత్తం ఒక శాతం ప్రజల వద్ద కేంద్రీకృతమైందన్నారు. ప్రభుత్వ గణాంకాలే ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లిందని చెబుతున్నాయని ఈ సమయంలో నిత్యావసర వస్తువులుగా మారిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఎలా పెంచుతారని ప్రశ్నించారు. మోడీకి దేశ ప్రజల కంటే ఆయన మిత్రులైన కార్పొరేట్ల పట్లనే మక్కువ ఎక్కువ అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ధరలు పెరుగుతున్నాయని హేమంతరావు ఆరోపించారు. పెరిగిన ధరలను ఉపసంహరించుకోకపోతే ఈ ప్రభుత్వానికి –పతనం తప్పదన్నారు. మతం పేరు, దేవుని పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలను మోడీ సర్కార్ ఇబ్బందులకు గురి చేస్తుందని ఇందుకు తగిన ఫలితం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడికంటి –వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రావణ్, సైదా, జ్వాలా నర్సింహారావు పాల్గొన్నారు

# ఉద్దీపకం ప్రాధాన్యాన్ని వివరించాలి

### ఐటిడిఏ పిఓ రాహుల్



**టేకులపల్లి ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** ఇంగ్లిష్, గణితంలో కనీస సామర్థ్యాల్లో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏ కాలనీ తండాలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలను శు క్రవారం సందర్శించిన ఆయన ఉద్దీపకం వర్క్‌బుక్స్, వేదిక్ మ్యాథ్స్‌కు సంబంధించి పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారనే విషయాన్ని స్వయంగా ఆయన పరిశీలించారు. విద్యార్థులతో బోర్డుపై రాయించి ఒక్కో విద్యార్థిని లేపి ప్రగతిని పరిశీలించారు. 1 నుంచి 5 తరగతి వరకు చదువుతున్న పిల్లలు ఇంగ్లిష్ చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో వెనుకబడిపోతున్నందున వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇల్లందు గిరిజన సంక్షేమ సహాయ అధికారులు సూర్ణపాక రాధమ్మ, హెచ్‌ఎంలు బానోత్ అమర్ సింగ్, ఉపాధ్యాయులు ఎల్ విజయ పాల్గొన్నారు

# గ్యాస్ ధర పెంపును ఉపసంహరించుకోవాలి



**గార్ల, నవభూమి, ఏప్రిల్ 8:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి అలవాల సత్యవతి డిమాండ్ చేశారు. గ్యాస్ ధర పెంపు ను నిరసిస్తూ మంగళవారం గార్ల నెహ్రూ సెంటర్ లో ఖాళీ సిలెండర్ లతో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అంటూ ప్రచారం చేసి ఇప్పుడు ఇష్టమైన రీతిలో సిలిండర్ల ధరలు పెంచుకుంటూ పేదల భారం మోపడం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధర ఉపసంహరించుకోవాలని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, వీరస్వామి, రమా, మౌలానా, రామకృష్ణ, ఉమావతి, సుజాత, పద్మ, కోటయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం చేరిన ఏకరూప దుస్తుల వస్త్రం

**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి జిల్లా బ్యూరో:** 2025-26 విద్యా సంవత్సరమునకు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తుల వస్త్రం కొత్తగూడెం మండలానికి చేరింది. పాఠశాల వారీగా చేసిన వస్త్రాన్ని కొత్తగూడెం ఎంఈఓ డా ప్రభుదయాల్ ఆయా ప్రధానోపాధ్యాయులకు అందిస్తూ, ముందుగానే ఎంపిక చేసిన స్వయం సహాయక బృందాల దర్జీలకు ప్రతి విద్యార్థి వారి కొలత ప్రకారం ప్రభుత్వం సూచించిన మేర కుట్టించాలని కోరారు.



# శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచలో అన్నదానం

■ రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల







**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** శ్రీరామనవమి అనంతరం శ్రీరామ పట్టాభిషేకం సందర్భంగా పాల్వంచ పట్టణ పరిధిలోని వికలాంగుల కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. కాలనీకి చెందిన భక్తులు, మహిళలతో పాటు కాంగ్రెస్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శ్రీరామనవమి అనంతరం జరిగే మహా పట్టాభిషేకం రోజు భక్తులకు అన్నసంతర్పణ చేయడం ఆనవాయితీ అన్నారు. అభయాంజనేయస్వామి దేవాలయం కమిటీ ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, నిర్వాహకులు బండి వెంకటేశ్వర్లు, బాదావత్ జవహర్ లాల్, జనార్ధన రెడ్డి, నూనావత్ వాసు, ఆదినారాయణ, తమ్మిశెట్టి ఏడుకొండలు, నారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, బండి అంబేద్కర్, సిపిఐ నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేస్వరరావు, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్‌గడ్‌లో జరుగుతున్న ఆదివాసి జాతి హననాన్ని ఆపాలి

■ ఆపరేషన్ కగారును వెంటనే నిలుపుదల చేయాలి

■ రాష్ట్ర వ్యాప్త సదస్సులు జయప్రదం చేయండి

■ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**గుండాల ఏప్రిల్ 8 నవభూమి:** ఆపరేషన్ కగార్ పేరట మధ్య భారతంలో ఆదివాసి జాతి హననానికి బిజెపి కి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా అత్యాకాండకు తెగబడుతున్నాయని న్యూడెమోక్రసీ నాయకులు గుగులోత్ రామ్ చందర్ అన్నారు. చతిస్గడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్యగావిస్తున్నారు. ఈ అత్యాకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హత మారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు ఆలోచన పరులు తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని కోరుతున్నది. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు జయప్రదం చేయాలని అన్నారు. ఈ సదస్సులో పాల్గొని మధ్య భారతంలోని ఆదివాసి ప్రజానీకం జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ హమారా హై అంటూ అడవిని అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై క్రూర మరణకాండను నిరసిద్దామని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం. కార్పొరేట్ సంస్థల నుండి అడవులను ఆ అడవులలోని అపారమైన సహజ సంపదలను ఖనిజ నిక్షేపాలను వనరులను పరిరక్షించడం ద్వారానే తమ జీవిత మనుగడ ఆధారపడి ఉంటుందని పోరాడుతున్న అడవి బిడ్డలకు కొండంత అండగా నిలబడదాం. వారి పోరాటాల మూలంగా షెడ్యూల్డ్ 5 షెడ్యూల్డ్ 6 లలో వారి రక్షణ కోసం ఎన్నో చట్టాలను అవకాశాలను కల్పించిన రాజ్యాంగ. రాజ్యాంగం హక్కులను కూడా కాలరాస్తున్నది ఆదివాసుల హక్కుల కు విఘాతం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఆదివాసీలు జీవిస్తున్న అటవీ ప్రాంతాలలో చట్టాలకు విరుద్ధంగా తాము ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన సాగుతున్నది మన హక్కులు మనం కాపాడుకోవడం కోసం సదస్సులోకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో కాచనపల్లి తండా ప్రజలు పాల్గొన్నారు

# తాగునీటి సమస్య తలెత్తవద్దు

■ ఆర్డబ్ల్యూఎస్ మండలాధికారులతో ఎమ్మెల్యే జారె సమీక్ష



**దమ్మపేట ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న అశ్వారావుపేట దమ్మపేట ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ మండలాల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించి వేసవికాలం దృష్ట్యా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి మంచినీళ్లకు అసౌకర్యం కలగకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకొని రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. అదేవిధంగా ఇంకా ఎక్కడైనా బోర్లు మోటార్లు అవసరమైన ప్రతిపాదనలు అందించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ సలీం, ఏఈలు సాయికృష్ణ, వరప్రసాద్, సతీష్ కుమార్ పాల్గొన్నారు

# ఆసుపత్రి రోగుల దాహం తీరుస్తున్న లగడపాటి

నవభూమి వార్తకు స్పందన





**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మంచినీళ్లు లేవని నవభూమి దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ స్పందించారు. పెద్ద మనసుతో ఆయన అక్కడ కుండలు ఏర్పాటు చేయించారు. ఈ రెండు నెలలపాటు మినరల్ వాటర్ ను ఉచితంగా పోయిస్తున్నారు. రమేష్ స్పందన పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన, టీఎస్‌టి డబ్ల్యూటియు జిల్లా అధ్యక్షులు సర్వేశ్వరరావు తనయుడు

## టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర శాఖ శ్రద్ధాంజలి



**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్ టి డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షులు కే. సర్వేశ్వరరావు దొర తనయుడు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందినారు. భద్రాచలం తన నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి టీఎస్ టి డబ్ల్యూ టి యు రాష్ట్ర శాఖ పక్షాన నివాళులర్పించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మరింత మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన టీఎస్ డబ్ల్యూ టి యురాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు నాయక్. వారితో పాటు దమ్మపేట ఏ టి డి ఓ చంద్రమోహన్, వైరా ఏటీడీఓ జహీరుద్దీన్, రాష్ట్ర గౌరవ సలహాదారు జి. బద్రు పీజీహెచ్ఎం పాల్వంచ, రాష్ట్ర టీఎస్ టి డబ్ల్యూ టి యు సీనియర్ నాయకులు ఇస్లావత్ బాలు నాయక్, అలియాస్ గడ్డంబాలు, ఎక్స్ టీఎస్ టి డబ్ల్యూ టి యు ప్రెసిడెంట్ కుంజా సీతారాములు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బి.వి. తేజావత్ మోహన్ లాల్, రాష్ట్రటీఎస్ టి డబ్ల్యూ టి యు నాయకులు గోవింద్ నాయక్, నగేష్ పీడీ, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మూడ్ బాలు, జిల్లా నాయకులు కల్తీ వెంకటేశ్వర్లు పీడీ, బి. డాంగే,ఎన్.క్రిష్ణ,కె.రమేష్ ఎస్ఏ ఇంగ్లీష్, రాధాకృష్ణమూర్తి, ధర్మయ్య, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగ తెగి పూరిల్లు దగ్ధం



**ములకలపల్లి ఏప్రిల్ 8 నవభూమి:** ములకలపల్లి మండలంలో రామచంద్రపురం గ్రామంలో మంగళవారం సాయంత్రం ఊరిలో దగ్ధం కావడం జరిగింది.బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.భారీ ఈదురు గాలికి షార్ట్ సర్క్యూట్ వల్ల డాల్డా అరుణమ్మ.ఒంటరి మహిళ పూరీలు దగ్ధం.సుమారు ఐదు లక్షల వరకు నగదు కాలిపోయిందని ఇంట్లో ఎవరు లేకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది. ఇంట్లో అరుణమ్మ తో పాటు తన మనవడు ఆ ఇంట్లో నివసిస్తూ ఉండేవారు.

# బీటీపీఎస్‌లో శాంక్షన్ పోస్టులను మంజూరు చేయాలి

■ జెన్కో సీఎండీకి వినతి పత్రం ఇచ్చిన టిఎస్పిఈయు - 1535 నాయకులు

**పాల్వంచ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** బీటీపీఎస్ కర్మాగారంలో శాంక్షన్ పోస్టులు మంజూరు చేయాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ -1535 నాయకులు జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా ను కోరారు. బీటీపీఎస్ సందర్శనకు మంగళవారం వచ్చిన జెన్కో సీఎండీని టిఎస్పిఈయు -1535 రీజినల్ అధ్యక్షులు వి. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. రామచందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్డి. రఫీ తదితరులు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. శాంక్షన్ పోస్టులను మంజూరు చేస్తే ప్రస్తుతం పనిచేస్తున్న పలువురు కార్మికులకు ప్రమోషన్లు లభిస్తాయని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రమోషన్లు లేక పది, పదిహేను సంవత్సరాలుగా కార్మికులు ఒకే క్యాడర్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మాగారంలో డ్రైవర్లు, లోకో ఆపరేటర్లు, క్రేన్ ఆపరేటర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. కర్మాగారం లో భూనిర్వాసితులు, ఉద్యోగాలు చేరే సమయంలో కొందరి



విద్యార్హత తప్పుగా నమోదయిందని, విద్యార్హతకు అనుగుణంగా ఉండే డెసిగ్నేషన్ తో ఉద్యోగాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జార్జ్, కె. జాన్ రెడ్డి, ఏ. సురేష్, ఆర్. రవిచంద్ర, డి.సాయి బాబా, ఉపేంద్ర చారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కడప గడప దాటి పీఠాధిపతిగా ఖమ్మం గుమ్మంలోకి

## ఉమ్మడి జిల్లాలో ఆధ్యాత్మిక,సామాజిక అభివృద్ధికి విశేష కృషి

■ విజయవంతంగా తొలి వసంతం పూర్తి చేసుకున్న

■ ఖమ్మం ఆర్‌సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్‌కు

■ అభినందనలు తెలుపుతున్న క్రైస్తవ సమాజం

**మోదుగు ఆదామ్/నవభూమి/ జూలురుపాడు** కతోలిక గురువుగా నాలుగు దశాబ్దాల అనుభవంతో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ కార్య క్రమాలకు డైరెక్టర్ గా కౌన్సిలర్ గా వ్యవహరించి ఖ్యాతిని ఆర్జించి కతొలిక గురువు గా దైవ సేవలో తరించి కతోలిక జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ చేత పీఠాధిపతి (బిషప్)గా ఎన్నిక చేయబడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని రాయల సీమ ప్రాంతం కడప గడప నుంచి తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమాల ఖిల్లా ఖమ్మం గుమ్మంలోకి రోమన్ కేథలిక్ మిషన్ బిషప్ గా మోస్ట్ రైట్ రెవరెండ్ డాక్టర్ సగిలి ప్రకాష్ అడుగిడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆధ్యాత్మిక,సామాజిక,విద్యా,వైద్య,సేవా రంగాలలో అభివృద్ధి పరుస్తూ తన ప్రత్యేకతను ముద్రించి తొలి వసంతాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు.

ఆయన 2024 ఏప్రిల్ 9 వ తేదీన తెలుగు జాతి ప్రత్యేకంగా జరుపుకునే తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన కరుణగిరి లో దివ్య కారుణ్య మహా పుణ్య క్షేత్రంలో అంగరంగ వైభవంగా జరిగిన కార్య క్రమంలో పోప్ ప్రతినిధి జస్టిన్ ఆధ్వర్యంలో తెలుగు జాతి గర్వించదగ్గ హైదరాబాద్ ఆర్చ్ బిషప్,భారత దేశ పోప్ రాయబారి కార్డినల్ పూల ఆంథోనీ అమృత హస్తాల మీదుగా పీఠాధిపతి గా అభిషేకం పొందారు.

పీఠాధిపతిగా సగిలి ప్రకాష్ విశ్వ కతోలిక సభ నిర్దేశించిన కార్య క్రమాలను క్రీస్తు సువార్త ను ప్రజలకు అందిస్తూ ప్రజలలో భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు.బిషప్ గా తొలిసారి బాధ్యతలు స్వీకరించి గోదావరి నదికి ఇరువైపులా వ్యాపించిన ఖమ్మం పీఠాన్ని సందర్శిస్తూ స్థానిక విచారణ సంఘాలను పర్యవేక్షిస్తున్నారు.వివిధ పుణ్య క్షేత్రాలు కరుణగిరి,పాల్వంచ,పాలేరు,బనిగండ్ల పాడులో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఖమ్మం లో గత శతాబ్ద కాలంలో కనీ వినీ ఎరుగని రీతిలో మున్నేరు వరదలు కరుణగిరి ప్రాంతాన్ని ముంచెత్తాయి.తక్షణ సహాయక చర్యలు గైకొని నగర ప్రజలకు ఆపన్న హస్తం అందించారు.

ఖమ్మం పీఠంలో కతోలిక విద్యా సంస్థల ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను సమీక్షిస్తూ రెడ్డిగూడెంలోని క్రీస్తుజ్యోతి కళాశాల సిల్వర్ జూబిలీ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తనకు స్నేహితులైన వారు నిర్వహిస్తున్న సామాజిక సంస్థ ఎఫ్ సి ఎన్ డాక్టర్ గీత అండ్ టామ్ ద్వారా సాంకేతిక,వృత్తి విద్యనభ్యసిస్తున్న దాదాపు 200 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు.

అందరికీ ఆరోగ్యం పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు కొన్ని ప్రాంతాలలో మొబైల్ వ్యాన్ ద్వారా మెడికల్ క్యాంపుల నిర్వహణ ద్వారా పేద రోగులకు స్వస్థత చేకూర్చి చేయూతనిస్తున్నారు. నిరుద్యోగ యువతకు డయసిస్ సోషల్ సర్వీస్ సంస్థ ద్వారా యువతకు వృత్తి శిక్షణ,ఆర్థిక సహాయ కార్య క్రమాల ద్వారా యువత వికాసానికి దోహదం చేస్తున్నారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలని జాతీయ స్థాయి నిరసన కార్య క్రమంలో బాగంగా బిషప్ నాయకత్వంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవులతో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కు మెమొరాండం సమర్పించారు.

పాలేరు విచారణలో ఏర్పాటు చేసిన మేరీ మాత స్వరూపాలలో ఆసియా ఖండంలోనే ఎత్తైన 70 అడుగుల పాలేరు మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఆరోగ్య మాత,రక్షణగిరి ఉత్సవాలలో పాల్గొన్నారు.కరుణగిరి పుణ్య క్షేత్రం సిల్వర్ జూబిలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.విశ్వ కతోలిక సభ ప్రకటించిన క్రీస్తు జయంతి జూబిలీ ఉత్సవాలను పురస్కరించుకొని కార్య క్రమాలను ప్రారంభించారు. ఖమ్మం డయసిస్ లో ఇంతటి మహోన్నత సేవలు అందిస్తున్న బిషప్ గురించి కొంత తెలుసుకుందాం.ఆయన కడప జిల్లా కలసపాడు విచారణ మహానందిపల్లె లో సాధారణ కతోలిక కుటుంబంలో జన్మించారు.సెయింట్ జోసెఫ్ బోర్డింగ్ స్కూల్ లో పదవ తరగతి వరకు చదువు కున్నారు.ఇంటర్ విద్యా తో పాటు తత్వశాస్త్రం సెయింట్ పీటర్స్ మైనర్ సెమినార్



కడపలో అనంతరం చెన్నై లోని సేక్రెడ్ హార్ట్ మేజర్ సెమినరీ లో గురువిద్య పూర్తిచేసుకొని 1984 ఏప్రిల్ 25న కడప జిల్లా బద్వేల్ విచారణ సహాయ గురువు గా ఆధ్యాత్మిక జీవితం ప్రారంభించారు. కడప,మైదుకూరు,పోరుమామిళ్ళ,చిత్తూరు, తిరుపతి విచారణలలో సువార్త పరిచర్య చేశారు. పునీత డాన్ బాస్కో వారి జీవితానికి ప్రభావితులైన డాక్టర్ సగిలి ప్రకాష్ యువత,విద్యా,వైద్యం అంశాలలో తన సేవలను విస్తరించారు. జాతీయ స్థాయిలో కతోలిక యూత్ డైరెక్టర్ గా,బెంగళూరు లో గల ప్రతిష్టాత్మకమైన సెయింట్ జాన్స్ మెడికల్ కళాశాల డైరెక్టర్ గా సేవలందించారు.అంతర్జాతీయ స్థాయిలో చార్లెస్ ద ఫుకో జీసస్ కారేదాన్ పీస్ ఫెడర్నిటి కి ఆసియా ఖండ కమిటీకి కౌన్సిలర్ గా సమర్థంగా,అంకిత భావంతో సేవలందించి అంతర్జాతీయ స్థాయిలో కీర్తి గడించిన తొలి తెలుగు వ్యక్తి డాక్టర్ సగిలి ప్రకాష్ కావటం విశేషం. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సేవలందించి నేడు ఖమ్మం పీఠాధిపతి గా తొలి వసంతాన్ని విజయవంతం గా పూర్తి చేసుకొని దైవ,మానవ సేవలో అలుపెరుగక క్రీస్తు మార్గంలో పయనిస్తున్న డాక్టర్ సగిలి ప్రకాష్ సేవలు ఆ చంద్రతారార్కం,అజరామరంగా నిలువాలని ఆశిస్తూ మేత్రాసన ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# గాలి వాన బీభత్సం వరి,మామిడి రైతులకి తీవ్ర నష్టం





**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 8 నవభూమి:** మండలంలో సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులతో వర్షం రావడంతో కోతలకి వచ్చిన వరి పంట, మామిడి రైతులకి ఏమి చేయాలో తెలియని స్థితి. రైతులు ఆరు కాలం పండించిన పంట నేల పాలు కావడంతో తీవ్రమైన నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు


# 20 నుండి సార్వత్రిక విద్యాపీఠం పరీక్షలు

## పకడ్బందీ ఏర్పాట్లు: అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** ఈనెల 20 నుండి జరిగే సార్వత్రిక విద్యాపీఠం పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ (రెవెన్యూ) ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి లోని ఆయన చాంబర్లో జరిగిన వివిధ శాఖల జిల్లా అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదో తరగతిలో 720 మందికి మూడు పరీక్ష కేంద్రాలు, ఇంటర్లో 826 మందికి నాలుగు సెంటర్లు ఏర్పాటు చేశారని వివరించారు. ప్రతి సెంటర్లో తాగునీరు, విద్యుత్తు, ఫస్ట్ ఎయిడ్, ఓ ఆర్ ఎస్ వప్యాకెట్లు, ఉంచాలన్నారు. టాయిలెట్స్ ఉండాలని పోలీస్ భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష జరిగే రోజుల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ సెంటర్లు మూసివేయాలన్నారు. అభ్యర్థులు పరీక్షకు ముందు రోజే తమ సెంటర్ ను గుర్తించాలని, పరీక్ష రోజు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలో మొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు లకు అనుమతి లేదన్నారు. సమావేశంలో డిఇఓ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు ఎకరాల మునగ తోట నేలమట్టం



**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 8 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఆశారావుపేట మండలం కొత్త మామిళ్ల వారి గూడెం గ్రామానికి. చెందిన నల్లాని వెంకటేశ్వరరావు కు చెందిన నాలుగు ఎకరాల ములగ తోట సాగు చేస్తున్నాడు పూత పిందె కాయ దశలో ఉండగా గత రాత్రి భారీ వర్షం ఈదురుగాలతో నాలుగు ఎకరాల మునగ తోట పూర్తిగా నేలమట్టం అయింది. సుమారు మూడు లక్షలు నష్టం జరిగింది. ప్రభుత్వం నన్ను ఆదుకోవాలని, లేని పక్షంలో ఆత్మహత్య శరణ్యం అని రైతు ఆవేదన చెందుతున్నాడు. జిల్లా అధికారులు మునగ పంటపై అధిక దిగుబడి రాబట్టవచ్చని చెప్పటం వలన అధికారుల ప్రోత్సాహంతో నాలుగు ఎకరాల మునగ తోట వేయటం జరిగిందని అన్నారు

# రాజ్యాంగాన్ని పరిరక్షించాలి: పువ్వాళ్ళ



**ఏర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 8:** రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అణగదుకుతున్నదని రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా పనిచేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ అమలకు 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగనిర్మాత అంబేద్కర్ ని అవమానించే విధంగాచేసిన వ్యాఖ్య లకు నిరసనగా జై బాపు,జై భీమ్,జై సంవి ధాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షు లు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,జిల్లా బీసీసెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీర భద్రం,జిల్లామహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాదుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధిసంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నా రు. స్థానిక సంస్థలఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు రాజ్యాంగపరిరక్షణ కార్య క్రమాన్ని సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వరంగ విలువలకుతూట్లు పొడుస్తుందని,ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రజలహక్కుల ను కాలరాస్తుందని అన్నారు. రాజ్యాంగం మరియు మహాత్మా గాంధీ,అంబేద్కర్ సిద్ధాంతాలను దేశప్రజలుగా కాపాడు కోవాల్సిన బాధ్యతమనఅందరిపై ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో చావా రామకృష్ణ,అను మోలు వెంకటకృష్ణారావు,శీలం శ్రీనివాస రెడ్డి,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,మూల్పూరి శ్రీని వాసరావు,పంబి సాంబశివరావు,షేక్ ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణరావు,రాజీవ్ గాంధీ,పసుపులేటి వెంకట నారాయణ, వెంకటనరసయ్య, పాండు రంగారావు, రామిరెడ్డి,బాబురావు,దేవరకొండ శ్రీను, రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘ నాయకులు,క్లస్టర్ ఇంచార్జ్ లు,డైరెక్టర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బూడిదను తరలించేందుకు సేల్ ఆర్డర్ ఇచ్చి ఆదుకోవాలి

## ■ గిరిజన కాంట్రాక్టర్ల ఆవేదన



**పాల్వంచ ఏప్రిల్ 8 నవభూమి ప్రతినిధి:** జెన్కో యాజమాన్యం అర్హత, అనుభవం కలిగిన స్థానిక గిరిజన కాంట్రాక్టర్లకు ఈ ఆర్థిక సంవత్సరానికి బూడిద తరలించే ఏజెన్సీలను సేల్ ఆర్డర్ ఇచ్చి ఆదుకోవాలని పలువురు గిరిజన కాంట్రాక్టర్లు కోరుతున్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జెన్కో యాజమాన్యం కొత్తగా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి గాను కేటీపీఎస్ బూడిద తరలించెందుకు టెండర్ నోటిఫికేషన్ జారీ చేయవలసి ఉండగా, వారు ఎటువంటి నిర్ణయం తీసుకోక ముందే ముగ్గురు వ్యక్తులు రాజకీయ అండదండలతో, జెన్కో అధికారులపై ఒత్తిడి తెచ్చి అక్రమంగా బూడిద తరలిస్తున్నారని ఆరోపించారు. గడిచిన 5 నెలల్లో ఎటువంటి అర్హత లేని కేవలం ముగ్గురు గిరిజన కాంట్రాక్టర్లకు మాత్రమే బూడిద తరలించుటకు అవకాశం ఇచ్చి, ప్రతి రోజు సుమారుగా 8 లక్షల రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారని, అనుమానం వ్యక్తం చేశారు. గడిచిన 5 నెలల్లో సుమారు 5 నుంచి 6 కోట్ల రూపాయలు చేతులు మారాయని వారు పేర్కొన్నారు. అర్హులైన 39 మంది గిరిజన కాంట్రాక్టర్ల పొట్ట కొట్టి కేవలం ముగ్గురు కాంట్రాక్టర్లతో అక్రమంగా యాష్ తరలింపుకు అనుమతి ఇవ్వటం అన్యాయమన్నారు. గత 5 నెలలుగా 5, 6 దశల్లో బూడిద తరలింపు (పౌండ్ యాష్, బాటమ్ యాష్, ఫ్లై యాష్) కేవలం అనర్హులైన ముగ్గురు గిరిజన కాంట్రాక్టర్లకు మాత్రమే సేల్ ఆర్డర్ ఇచ్చి, మిగిలిన అర్హులైన గిరిజన కాంట్రాక్టర్లకు ఇవ్వకుండా యాష్ మాఫియా జరుగుతున్న పట్టించు కునే నాథుడే లేకుండా పోయారని అన్నారు. గత 5, 6 సంవత్సరాలుగా పాల్వంచ కేటీపీఎస్ నుండి వెలువడే పౌండ్ యాష్, బాటమ్ యాష్, ఫ్లై యాష్ తరలించెందుకు జెన్కో యాజమాన్యం ఆఫ్లైన్, ఆన్లైన్ ప్రక్రియ ద్వారా గిరిజనులు, గిరిజనేతరుల కాంట్రాక్టర్లను ప్రతి ఆర్థిక సంవత్సరం నవంబర్ నెల మొదటి వారం నుండి మార్చి నెల 31వ తారీకు వరకు బూడిద తరలింపు ప్రక్రియ జరుగుతూ ఉండేదని అన్నారు. అర్హులైన గిరిజన కాంట్రాక్టర్ల ఎంపిక చేసే ప్రక్రియ భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కు టీజీ జెన్కో ఆదేశాలు ఇచ్చారని, దాని ఆధారంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్, కేటీపీఎస్ యాజమాన్యం కేటీపీఎస్ ప్రభావిత ప్రాంతాలను పేరుకుపోయిన బూడిద చెరువులను పరిశీలించి, అత్యధికంగా నష్టపోతున్న గ్రామాలైన కరకవాగు, పునుకుల, పుల్లయగూడెం, సూరారం గ్రామాలను గుర్తించి, ఈ నాలుగు గ్రామాలకు చెందిన గిరిజన కాంట్రాక్టర్లకు పత్రికా ప్రకటన ద్వారా బూడిద తరలించుటకు దరఖాస్తు కోరటం జరిగిందన్నారు. సుమారు 70 మంది గిరిజన కాంట్రాక్టర్లు దరఖాస్తు చేసుకోగా ఐటీడీఏ యాజమాన్యం కేటీపీఎస్ యాజమాన్యం ఇరువురు పరిశీలించి సుమారు 39 మంది గిరిజన కాంట్రాక్టర్లను బూడిద తరలించే అర్హత జాబితా ఇచ్చారన్నారు. ఈ 39 మంది జాబితాను జెన్కో యాజమాన్యంకు పంపించారని, జెన్కో యాజమాన్యం అర్హులైన 39 మంది గిరిజన కాంట్రాక్టర్లకు కేటీపీఎస్ లో వెలువడే బూడిద తరలించుటకు సేల్ ఆర్డర్ ఇవ్వవలసి ఉండగా, ఆలస్యం చేయటం తో, 39 మంది లో ఉన్న 13 మంది గిరిజన కాంట్రాక్టర్లు గౌరవ హైకోర్టును ఆశ్రయించగా (%బౌ% 32042-2024), గౌరవ హైకోర్టు వారు 21.11.2024న 13 మందికి వెంటనే ఒక వారంలోగా సేల్ ఆర్డర్ ఇవ్వాలని జెన్కో యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారన్నారు. తమకు ఈ ఆర్థిక సంవత్సరం కూడ అన్యాయం జరిగేతే పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పటికైనా జెన్కో యాజమాన్యం గ్రహించి అర్హత, అనుభవం కలిగిన స్థానిక గిరిజన కాంట్రాక్టర్లకు ఈ ఆర్థిక సంవత్సరానికి సేల్ ఆర్డర్ ఇచ్చి ఆదుకుంటారని కోరుకుంటున్నాము. ప్రస్తుతం ఎటువంటి ఆదేశాలు ఆర్డర్ లేకుండా అక్రమంగా బూడిద తరలిస్తున్న ఏజెన్సీలను నిలిపివేయని లేని పక్షం లో యాష్ తరలింపు ప్రక్రియను అడ్డుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశం లో భట్టు నరేష్ , ధర్మసూత్ చందర్, భట్టు అశోక్, భట్టు క్రిష్ణ , బోడా భీమ , తదితరులు పాల్గొన్నారు.

# జెటిఓ జూనియర్ టెక్నికల్ ఉద్యోగాన్ని సంపాదించిన మదుగని నరేష్ యాదవ్‌కు యాదవ సంఘం సభ్యులు ఘనంగా సన్మానం

**వీపనగండ్ల ఏప్రిల్ 9 నవభూమి–** ఇటీవల వెలువడించిన ఫలితాల్లో మండల కేంద్రం చెందిన యువకునికి యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం యూత్ అధ్యక్షులు మదుగని శివ యాదవ్ అదేవిధంగా సంఘం పెద్దలు యువకులు మాట్లాడుతూ,,, వీపనగండ్ల మండల కేంద్రానికి చెందినటువంటి మదుగని రాముడు పెంటమ్మ కుమారుడు మదగని నరేష్ యాదవ్ ఇటీవల వెలువడినటువంటి టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ ఫలితాలలో జె టి ఓ జూనియర్ టెక్నికల్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగాన్ని సాధించిన, యువకుడిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. నరేష్ ఉద్యోగం సాధించినందుకు వారి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవడమే కాకుండా యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు క్యాతం కురుమయ్య యాదవ్, ఎత్తం కృష్ణయ్య యాదవ్, బత్తుల యాదయ్య యాదవ్, ముంత మల్లన్న యాదవ్, ముంత కృష్ణయ్య యాదవ్,మధుగని వెంకటయ్య యాదవ్, మధుగని వీరబాబు యాదవ్,ఇంకా సంఘ పెద్దలు యువకులు పాల్గొన్నారు

